

# ఖమ్మంలో చరిత్ర సృష్టిస్తాం

## కాంగ్రెస్ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వడ్డెబోయిన

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ప్రస్తుత పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డి విజయంతో ఖమ్మం ఉమ్మడి జిల్లాలో చరిత్ర సృష్టిస్తామని మాజీ కార్పొరేటర్, కాంగ్రెస్ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వడ్డెబోయిన నర్సింహారావు అన్నారు. ఖమ్మం పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘురామిరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ బుధవారం ఖమ్మంలోని 25వ డివిజన్‌లో డివిజన్ అధ్యక్షులు దాసరి పూర్ణ, కాంగ్రెస్ నాయకులు వడ్డెబోయిన శ్రీనివాస్, శంకర్, నాగిశెట్టి కృష్ణ,ఎం నాగభూషణం, రాకొండె కృష్ణ, అనిశెట్టి గిరి, బ్యాలా, ఉమ, రమ్య, యలగందుల శ్రీను, కంబాల ప్రసాద్, అచ్చిత, మల్సూర్, గుజ్జారు నాగేశ్వరావు, జానీ, బాబా, వై. కృష్ణమూర్తి, కే.శ్రీను, డివిజన్ ముఖ్యనాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో కాంగ్రెస్ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వడ్డెబోయిన నర్సింహారావు మాట్లాడుతూ.. ఖమ్మం పార్లమెంటు స్థానంలో కమ్యూనిస్టుల మద్దతుతో కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డి విజయం నల్లేరుమీద నడకేనని జోస్యం చెప్పారు. 25వ డివిజన్‌లో కాంగ్రెస్ అభ్యర్థికి భారీ మెజారిటీ రావాలనీ, అందుకు ప్రతీ కార్యకర్త, అన్ని స్థాయిల కాంగ్రెస్ నాయకులు శక్తి వంచన లేకుండా కృషిచేయాలని పిలుపునిచ్చారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో భారతదేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని వడ్డెబోయిన ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లాలోని ముగ్గురు మంత్రులు భట్టివిక్రమార్క, తుమ్మల, పొంగులేటి, ఎంపీ, కేంద్ర మాజీ మంత్రి రేణుకాచౌదరి, తదితర ముఖ్య నేతల ముమ్మర ప్రచారంతో ఇప్పటికే కాంగ్రెస్ అభ్యర్థి రఘురామిరెడ్డి విజయం ఖాయమైందని వడ్డెబోయిన స్పష్టం చేశారు. ఖమ్మం నగరంలోని ప్రతీ డివిజన్‌తో పాటు ఉమ్మడి జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ శ్రేణులు ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల మెజారిటీని మించిన ఫలితాలు రావాలని వడ్డెబోయిన అన్నారు. ఉమ్మడి జిల్లాలో గత శాసనసభ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌ను అక్కున చేర్చుకుని ఆదరించారని అన్నారు. ప్రధానంగా ఖమ్మం నియోజకవర్గంలో తుమ్మల నాగేశ్వరావుకు 1,36,016 ఓట్లతో ఖమ్మం నియోజకవర్గ ప్రజలు బ్రహ్మరథం పట్టారనీ, మధిరలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు 1,08, 970 ఓట్లు, వైరాలో రాందాస్ నాయక్‌కు 93,913 ఓట్లు, పాలేరులో మంత్రి పొంగులేటికి 1,27,820 ఓట్లు, సత్తుపల్లిలో మట్టా రాగమయికి 1,11,245 ఓట్లు, అశ్వారావుపేటలో కాంగ్రెస్ అభ్యర్థి జారె ఆదినారాయణకు 74,993 ఓట్లు, కొత్తగూడెంలో కాంగ్రెస్ బలపరిచిన సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావుకు 80,336 ఓట్లు వేసి ప్రజలు ఆదరించారనీ, ఖమ్మం పార్లీమెంటు పరిధిలో ఎమ్మెల్యేలను ప్రజలు గెలిపించి తమ అభిప్రాయాన్ని స్పష్టం చేశారని అన్నారు. వీటిని మించిన మెజారిటీతో ఎంపీ అభ్యర్థి రఘురామి రెడ్డి విజయాన్ని సాధిస్తారని అందుకు ఎమ్మెల్యేలు, మంత్రులు పట్టుదలతో పనిచేస్తున్నారని వడ్డెబోయిన అన్నారు. అందుకే 25వ డివిజన్‌లోనూ కాంగ్రెస్‌కు అత్యధిక ఓట్లు పోలయ్యేలా కృషిచేయాల్సిన బాధ్యత మనందరిపైన ఉందన్నారు. ఇందిరమ్మ రాజ్యంలోనే పేద, మధ్యతరగతి, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు న్యాయం జరుగుతుందని అన్నారు. అందుకే ప్రతీ ఒక్కరూ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.

